# బారిస్టర్ గోపాలకిషన్ రావు

జానకీ! ఇటురా, ఏమి, జల్దీరా! నీకెన్నిమారులు చెప్పినా నీ చదువు నీదే, మన దేశము వాండ్లు జంగ్లీలు. వేఖూపులు. మొగుడు భార్యతో మాట్లాడితే తప్పట. భార్య మొగుని పక్కన కూర్చుంటే తప్పట ఫష్ నాన్ సెన్స్. ఐ డోంట్ కేర్!"

"ఏమండి మీరు సగము ఎంగిలీసులో మాట్లాడితే నాకేం అర్థమౌతుంది?"

"అందుకొరకే నిన్ను యింగ్లీషు చదువుకోమంటే చదువుకోవు."

"ఇప్పుడు లాంగ్వేజి ఎంత స్వీట్‌గా వుంటుందో నీకేం తెలుసును? మన భాష అంతా ట్రాష్..."

ఇదిగో నీవు నా వెంట దినమూ బాగె ఆయాకు షికారుకు రావలెను. లేడీ బూట్లు వేసుకోవలె. ఈ జంగ్లీ సొమ్ములు తీసివేసి నీటుగా డ్రెస్సు వేసుకోవలెను. హాజ్లీన్ స్నో మొన్న నేను తెచ్చిచ్చినానె దాన్ని ఉపయోగించు. నీ ఓల్డు ఫేషన్ అంతా విడిచి పెట్టవలెను'

జానకి వెటికీ జవాబియ్యలేదు. మళ్లీ ఆమెభర్త గోపాలకిషన్ రావుగారిట్లన్నారు. "ఏం పలుకవు? క్రాపు చేసుకొనవలెను. ఇంగ్లాండులో ఇప్పుడు బాబింగే ఫేషన్ అయిపోయింది."

"ఇట్లాంటి పనులు నాతో కావు. మీరేమన్నా అనండి. నేను ముండమోపులలాగు నెత్తి గొరిగించుకోను

ఏమీ నాకెదురాడ్తావా! సరే నిన్ని నాటి నుండి డైవోర్సు వేసినాను. వెళ్లు, తక్షణము ఇచ్చటినుండి వెళ్లు

జానకి మారు మాటాడకుండా యింట్లోకి వెళ్లింది.

• • • •

గోపాలకిషన్ రావు ఇంగ్లాండులో 5 ఏండ్లుండి 30 వేలు ఖర్చుపెట్టి బారిష్టరు అయి వచ్చినాడు. వచ్చి సంవత్సరము కూడా కాలేదు. సూటు బూట్లతోనే 24 గంటలును, వయస్సు 30 సంవత్సరాలుంటవి. మీసములు దినము తానే గొరుగుకుంటాడు. గొల్డ ఫ్లకు సిగరెట్లు దినము రెండు డబ్బాలు కాల్చివేస్తాడు. రామారావు మత్తేదారుకి తనొకే కుమారుడు. తల్లి దండ్రులు వృద్ధులు గోల్కొండవ్యాపారీలు మంచి భూస్థితి కలవారు. పలుకుబడి కలవారు. సుల్తానాబాద్ తాలూకాలో వీరిదే ప్రఖ్యాతి. హైదరాబాద్ నగరములో నాంపల్లిలో బంగ్లావీరి సొంతముదున్నది. అందు నివాసముచేస్తూ బ్యారిస్టరుగారు ప్రాక్టీసు చేస్తున్నారు. వచ్చినప్పటి నుండీ మొత్తము మూడు పొకర్దమాలు చేతికివచ్చినవి. ఫేసు అంతగా ప్రధానము కాదు. ఈ మూడింటిపైకి రెంటిలో అపజయము కలిగింది. వాద దౌర్బల్యము లేద నిన్నీ, నాజంగారే అన్యాయము చేసినారనిన్నీ బారిష్టరుగారంటారు. మూడవ దాంట్లో అదంపైరవీలో (హాజరు కానందువల్ల) ఖారీజ్ (కొట్టివేసి వారు).

తండ్రి పూర్వాచారపరాయణుడైనా ఉర్దూ అభిమానం కలవాడు. ధోవతి ఎల్లప్పుడు కట్టినా షేర్వానీ, తుర్కీటోపీ మాత్రము అభిమానవస్తువులు. తండ్రికి కొడుక్కు అభిప్రాయ భేదములేర్పడ్డవి. అతడు భార్యపై చేసే అత్యాచారాలు సహించలేకపోయాడు. బారిష్టరుగారు నెలదినాలనుండి భార్యను పలకరించుటలేదు. వేరే వివాహప్రయత్నంలో వున్నాడన్న సంగతి తెలిసింది తండ్రికి కోపము వచ్చింది. ఒకనాడు తండ్రీ కొడుకులకు రెండు గంటలసేపు తీవ్రమైన వాదము జరిగింది. తండ్రి ఉర్దూ ముక్కలను, కొడుకు ఇంగ్లీషు ముక్కలను తమ తెలుగులో కలిపి కోట్లాడుకున్నారు. తుదకు తేలిందేమంటే తండ్రి కొడుక్కి నోటీసు ఇచ్చినాడు తన ఇంట్లో వుండవద్దని.

* *** *

తండ్రి బారిష్టరు గారికి 30 వేల రూపాయలిచ్చి తన ఆస్తిపై హక్కు విడుదలచేయించి నాడు. ఇప్పుడు బారిష్టరుగారు రెసిడెన్సిలో ఇల్లు తీసికొన్నారు. బట్లరును ఏర్పాటు చేసుకున్నారు. తన వ్యవహారం సాగిస్తున్నారు. బెంగ్లూరునుండి వకాయన వచ్చినాడు. తాను కూడా బ్రాహ్మణుడేనని తన పిల్లనిచ్చి చేస్తానన్నాడు. పిల్లకూ 14 ఏండ్లుండవచ్చును. లక్షణంగా వుంది. హైగాఫ్యాషన్‌గా వున్నది.

అప్పడె ముంగురుల క్రాపుకూడా చేసుకున్నది. జానకి చూపులలో లేనట్టి క్రీగంటి చూపులు చాలా ఉన్నవి. ఆ కటాక్షవీక్షణ వీచికలలో బ్యారిష్టరుగారు కొట్టికొని పోయినారు. పెండ్లికి కట్నాలు గిట్నాలు లేవు. ఎవ్వరికినీ తెలియకుండానే పెండ్లి అయ్యింది. కూతురును బ్యారిష్టరువద్దనే వదిలి బెంగుళూరు పెద్దమనిషి సెలవు తీసుకొనిపోయాడు. కన్యపేరు రాజ్యలక్ష్మి. క్రొత్త సంసారం ప్రారంభంలోనే బారిష్టరు గారి ఇంట్లో ఒక చిన్న మిత్రమండలి సిద్దమైంది.

హాల్లో గోపాల్! మేమ్‌సాబ్ గారెక్కడ?

ఓ! ఆమె వుమెన్సు క్లబ్‌కు పోయింది.

సరే రేపు వస్తాను అని అజీముల్లా

బుట్సావాలా సెలవు తీసుకున్నాడు.

హాల్లో! నీ వొక్కడివే ఉన్నావు.

మిసెస్ గోపాల్ గారు లేరా?

"టెన్నిస్ ఆటకుపోయినది. రేపటికి తప్పకుండ రావాలె."

"నాలుగైదు మారులు రాజ్యలక్ష్మి నిన్ను విచారించింది."

జరూరు వస్తాను అని ప్రకాశంగారు వెళ్లిపోయారు.

ఇట్లా దినదినము మిత్రులు విశేషమైనారు. వారి సంఖ్య సుమారు రెండు డజన్లకు తక్కువలేరు. దినమూ జల్సాలూ బ్రాందీ విస్కీలతోగూడా. విక్కాజీ హోటల్ నుండి మంచిమంచి కట్లస్ వగైరా మాంసపదార్థములు వచ్చేవి. బిస్కెట్, కేక్ ప్రేస్ట్రీకి కొదువలేదు. రాజ్యలక్ష్మి ముఖ్యమైన హోస్టు. ప్రతిదినము సాయంత్రము రాజ్యలక్ష్మి అజీబుల్లా తోనో, ప్రకాశంతోనో థామస్ తోనో మోటారులో షికారు వెళ్లేది.

సర్వమతస్థులామె కు స్నేహితులు.

ఇట్లా రెండేండ్లు గడిచినవి ఇక్కడ. అక్కడ జానకి దినదినము కృశించిపోతుంది. రాత్రింబవళ్లు కన్నీరు కార్చుతూ వున్నది. అత్తమామలు ఓదార్చుతున్నారు. ఆమె వారికిప్పుడు కోడలుకాదు. ఆమెను వారు కొడుకువలెనే ప్రేమిస్తున్నారు. 'మా కోడలే వచ్చింది, మా కొడుకే ఉన్నాడు అనిమేము నిన్నే చూచుకొని వున్నాము'అనేవారు కోడలితో మామగారు. రామారావుకు ఎప్పటికప్పుడు కొడుకువార్తలు తెలుస్తూనే ఉన్నాయి. దినదినమతడు చేసే దుశ్చేష్టలు, అతని కొత్తభార్య క్రాపు, ఇంగ్లీషు మేం సాబ్ వేషము, షికారు, నానాజాతి రకరకపు స్నేహితులు, ఆట పాటలు, డిన్నర్లు ఇవన్నీ వింటూ వుండేవాడు.

ఈ విధంగా కొంత కాలం గడచిన తరువాత ఒక నాడు బ్యారిష్టరు గారు తమ భార్యతో ఇట్లా ముచ్చటించినారు.

"మైడియర్! నాకా అజీముల్లా మంచివాడుగా కనిపించడంలేదు. వాని స్నేహము వదులుకో"



"ఎందుకంటీ? అతడు ఫెర్ ఫెక్టు జంటిల్మెన్ గదా!

వాడు నీతో సరసాలాడేది నాకు సరిపడదు. వాడు నిన్ను అదే పనిగా చూస్తూ వుండడం నీ చేతిలో చేయి వైచవేసి షికారు చేయడం, నీవుంటేనే రావడం, లేక



సురవరం ప్రతాపరెడ్డి

పోతే తక్షణమే వెళ్లిపావడం, నేను మాట్లాడితే పెడవెవి పెట్టడం, నీవు నోరుతెరిస్తే తామా నోరు తెరుచు కొని చెవులు నిక్కించి వినడం ఇదంతా నాకునచ్చలేదు.

"మీరు జంటిల్మెన్ కారు. అతన్నీ, నన్నూ మీరు సం శయిస్తూ ఉన్నారు!"

రాజ్యలక్ష్మి కోపముతో బాణముల వంటి చూపులు బ్యారిష్టరు మీద విసిరివేసింది. బిరబిర బయటకు వెళ్లి పోయింది. స్వయముగా మోటారు నడుపుకుంటూ వెళ్లిపోయింది. ఆనాడు రాత్రి 10 గంటలకు ఇంటికి వచ్చింది. భార్యభర్తలు మాట్లాడలేదు. మర్నాడు పొద్దు న భర్త భోజనంచేసి ఎప్పటికో వెళ్లినపుడు కొంత సేపటికి మోటారులో అజీముల్లా వచ్చినాడు. రెండు ట్రంకులు మోటారులో పెట్టివారు. రాజ్యలక్ష్మిని తీసి కొని అజీముల్లా వెళ్లిపోయాడు.

* *** *

రెండు దినాలు చూచినాడు బ్యారిష్టరు. భార్య రాలే దు. బట్లరు వల్ల సంగతి కనుక్కున్నాడు. క్రోధం నిండింది. వెంటనే పోలీసులకు దరఖాస్తు ఇచ్చినాడు. తన భార్య 15 ఏండ్లది. సొమ్ములతో ఆ చిన్నదాన్ని అజీముల్లా అనే బూట్ల వర్తకుడు లేవదీసుకుని వెళ్లినాడు వలాను చేసి శిక్ష ఇస్తూ తన సొమ్మును తన భార్యను తన కప్పించవలసిందని.

***

కోర్టులో అల్వాల్ దర్జా నాజం ఫౌజ్దారీ యెదుట విచారణ. నేరస్థులిద్దరూ రాజ్యలక్ష్మి, అజీముల్లా హాజరు న్నారు. బ్యారిష్టరుగారు స్వయముగా తన కేసు నడుపుకుంటున్నారు.

కోర్టులో జనులు కిక్కిరిసి ఉన్నారు. ముఖ్యముగా హిందూ సంఘ సంస్కారులూ, ఆర్యసామాజికులు ముసల్మానులు ఉన్నారు. ఇదొక పెద్ద మత సంబంధ మగు వర్చ కిందికి పరిణమించింది. హిందువులు బ్యా రిష్టరు పక్షము. మహమ్మదీయులు అజీముల్లా పక్షము. అంతయు నాజంగారి చేతులలో వున్నా ఉభయ మత స్థులు తామే తీర్పుచేయువారివలె నానా విధముల అభి ప్రాయములిస్తూ తర్కిస్తున్నారు.

నాజం: రాజ్యలక్ష్మి వయసెంత?

బ్యారి: 15 ఏండ్లు

నాజం: నీ భార్య యైనట్లేమి రుజువు?

బ్యారి: ఆమె తండ్రియే నాకామెనిచ్చి వివాహము చేసి నాడు. 2 ఏండ్ల నుండి ఆమె నావద్ద కాపురం చేస్తూ ఉన్నది.

నాజం: (అజీముల్లాతో) నీవీ స్త్రీని లేవనెత్తుకుపోయింది వప్పకుంటావా?

అజీ: నెయ్ అదీ ఖుద్దు నావెంటా వచ్చింది సర్కార్! దాన్కి నాకు నికా అయింది ఇప్పుడదీ బేగం సాహెబా వుంది.

నాజం: ఆమెకు 15 ఏండ్లే కదా?

అజీ: గలత్ (అబద్ధం) 18 ఏండ్లు.

నాజి: ఏమి సుబూతు(సాక్ష్యం)

అజీ: ఆమెకీ 13 ఏండ్లు పడినప్పుడు మొట్టా మొదల్ 1000 రూపాయలిచ్చి మాది కన్నెరికము పెట్ట్యా ము

నాజి: ఆమె కస్బిన్ బోగంది సర్కార్! అదికీ తల్లీ ఈడ్నేవుంది. దియాఫ్తు చేస్కోండి.

నాజింగారు తల్లిని విచారించారు. ఆమె తాను గౌలీ గూ డెంలో నున్నట్లు మొదలు అజీముల్లా కన్నెరికం పెట్టిన ట్లు తర్వాత బ్యారిష్టరు గోపాల్‌రావుగారు తన బిడ్డకు 120 తులాలు బంగారుసొమ్ములు పెట్టి నెలకు 100 రూపాయలు ఇచ్చే కరారుతో తీసికొని పోయి రెండేడ్లుగా తన ఇంట్లో పెట్టుకున్నట్లు ఒక సంవత్సరమునుండి పైకం ఇవ్వడంలేదని అందువేత రాజ్యలక్ష్మి ఆయనను వదిలిందనీ ఇపుడు అజీముల్లా ఆమె మతంమార్చి పేరు రహిమాన్ బీగా మార్చి దుస్తులుమార్చి నికా చేసుకు న్నాడని తన కేమన్నా ఆక్షేపణ లేదనీ వాఙ్మూలం ఇచ్చింది.

* *** *

ముజ్రిములు బరి (నిందితులువిడుదల చేయబడి నా రు) అని నాజిముగార పైసలా వినిపించినారు. ముసల్మా నులు కోర్టుముందర అల్లా హు అక్బర్ అని జయధ్వాన ములు చేసినారు. రహిమాన్‌బీ మోటారులో కూర్చు న్నది. అజీముల్లాకు సుమారు 100 పూల హారాలు మెడలో వేసినారు. రహిమాన్ బీకీ కూడా కొన్నివేసినా రు.

బ్యారిష్టరు ఖిన్నుడై వెళ్లిపోయినాడు. ఇప్పుడింటి కె ళితే ఎవ్వరును తిరిగిచూడరు. తాను తెచ్చుకున్న తన భాగము ఆస్తి అంతయు లూటీ అయినది బంగ్లా అద్దె 3 నెలది బాకీ, యింటివాడు నోటీసు ఇచ్చినాడు. బట్లరు పోయినాడు. నౌకరు పోయినాడు. ఇంట్లో సామానులు వేలమైనవి. కృష్ణా అయ్యర్ హోటల్లో యిప్పుడు సాంబారు రసము జుర్రుకుంటున్నాడు.

ఒకనాడు తిన్నగా కాళ్లీడ్చుకుంటూ నాంపల్లి దిక్కు బయలుదేరినాడు. చక్కాగా తన తండ్రి ఇంటికిపోయి నాడు. పోతూనే జానకి కనబడ్డది. సీధా ఆమె కాళ్లమీద పడ్డాడు. "జానకి! నేను అపరాధిని తప్పు క్షమించు. నీలో దైవత్వము గుర్తించని అంధుడను. నాకుమంచి ప్రాయశ్చి త్తమైనది" అని యేమేమో ఏమేమో విలపించినాడు. జా ... తత్తరపాటుతో భర్తను లేవదీసింది. తానును కంట ... ట్టింది. ఒకరిని పట్టుకొని ఒకరు వలవల ఏడ్చి ... ఇంతలో రామారావు ప్రత్యక్షమైనాడు. "ఓరీ వెధ ... వెళ్లు నా ఇంటినుండి!" అని బ్యారిష్టరును గెంటినా ... నకి మామకాళ్లమీద పడి ఏడ్చినది. బ్రతిమాలు ... ఇంతలో రామారావుభార్య లోపలి నుండి వచ్చి ... చూడగానే-కన్నకడుపు గాన కౌగిలించుకు ... మారావు మనసు కరిగిపోయింది! "నాయనా! ... ష్టరీ ఇంతపని చేసింది. ఇదంతయు నీ తప్పే. ... ంగ్లండు పంపకుంటే నాకీ గతియెందుకు ప ... ఇప్పుడు ... అనుభవము కలిగినది. మీ పాదములాన, జానకి ... డు, యిక నేను మీ ఆజ్ఞావశవర్తినై హిందూ సంప్రదా యముల ప్రకారం జీవనము గడుపుదును."

ఇట్లు దీనమైన ఉపన్యాసము బ్యారిష్టరుగారిచ్చినారు. రామారావేమిన్నీ పలకలేదు. తల్లి కుమారుని ఇంటిలోని కి పిలుచుకొని పోయి సమయోచితోపచారాలు చేసింది●

